
www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00
Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 93 | శనివారం | 14 సెప్టెంబర్, 2024

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
☎ : 99484 33277 / 7288825681



## సీఎం సహాయ నిధికి విరాళాల వెల్లువ

### ముఖ్యమంత్రిని కలిసి చెక్కులు అందచేత

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని పలువురు కలిసి వరదసాయంపై తమవంతుగ ఆచెక్కులను అందచేశారు హిందూపూర్ టీడీపీ ఎమ్మెల్యే, హీరో బాలకృష్ణ చిన్న కుమార్తె తండ్రి తరపున 50 లక్షల చెక్కును అందించారు. శుక్రవారం మధ్యాహ్నం.. బాలయ్య కుమార్తె తేజస్విని.. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వరదలు వచ్చాయి. బాధితులకు అండగా 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు బాలకృష్ణ.

మిగతా 3లో



## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

.. వివరాలు 3లో

మద్యం కేసులో సుప్రీం కోర్టు బెయిల్

సీఎంగా విధుల నిర్వహణపై షరతులు





# వరదలతో తీవ్ర నష్టం

### నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధులు విడుదల చేయాలి

- తెలంగాణ వరద నష్టంపై కేంద్ర బృందంతో చర్చలు
- ఇటీవల వరద నష్టంపై శాశ్వత పరిష్కారానికి వినతి

## సచివాలయంలో కేంద్ర బృందంతో సీఎం రేవంత్ చర్చలు

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ఆయన సమావేశమయ్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలన్నారు. రాష్ట్రం లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల విడుదలకు విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిట్యెనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా

మిగతా 2 లో

## శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు

- ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్రలో బీఆర్ఎస్
- శాంతిభద్రతలపై కఠినంగా ఉండాల్సిదే
- డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, ప్రజానావ: ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో

మిగతా 2 లో



## అరికెపూడి గాంధీ ఇంటి వరకు ర్యాలీకి పిలుపు

- ఎక్కడికక్కడే బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్
- కోకాపేటలో హరీశ్‌రావు గృహ నిర్బంధం



.. వివరాలు 3లో

బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మొదలైన రచ్చ కొనసాగుతూనే ఉంది. వరుసగా రెండోరోజూ వ్యవహారం సాగింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఇంటికి ర్యాలీగా వెళ్లి సమావేశం నిర్వహిస్తామని బీఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావును గృహ నిర్బంధం చేశారు.



.. వివరాలు 2లో

## ప్రధాని చవితి కానుక

- 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు పచ్చజెండా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## ముగింపు దశకు చేరుకున్న గణేశ్ ఉత్సవాలు



- 25వేల మంది పోలీసులతో నిమజ్జన బందోబస్తు
- 17న నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- 1.30 గంటలకల్లా ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం
- అధికారులతో సమీక్షించిన సీపీ సీవీ ఆనంద్

.. వివరాలు 3లో



.. 7లో

## రీల్స్ మోజు.. కుటుంబం బలి

రైలుపట్టాలపై రీల్స్ చేస్తూ ప్రమాదంలో మృతి

## ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్న కౌశిక్ రెడ్డి

### పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ విమర్శ



.. 3లో




.. వివరాలు 2లో

## తెలంగాణ ఎమ్మెల్యేలకు విలువ లేదా?

- తిరుమలలో లేఖలు ఎందుకు అంగీకరించరు
- బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్

## టీఎన్వీ రమణకు ఘన నివాళి




**ఆసిఫాబాద్, ప్రజానావ:** ప్రజా సంఘల నాయకులు టీఎన్వీ రమణ రెండో వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో కేవీపీస్, డీవైఎఫ్ఐ , టీఏజీఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గెడం టికానంద్, కార్తీక్ , కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిలు ఆత్మకూరు సతీశ్, వడ్లూరి శ్రీకాంత్ , డివైఎఫ్ఐ జిల్లా నాయకురాలు, చిట్టి భారతి అక్షయ, సంతోష్ , ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని చవితి కానుక

- 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, ప్రజానావ:** తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్–హైదరాబాద్, దుర్గ్ – విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ది చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్–అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.




# వరదలతో తీవ్ర నష్టం

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిట్కెనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు..జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు %–% తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపుల్కెన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.



## తెలంగాణలో శాంతిభద్రతలు కరువు

**ఉద్యమంలోనూ ఇంతటి నిర్బంధం ఎదుర్కోలే**
**మీడియాతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**హైదరాబాద్, ప్రజానావ:** పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుఅన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఇంతటి నిర్బంధం ఎదు–ర్కోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. 'శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా వీరిద దాడి చేస్తే పది రోజుల్కెనా గుండాల వీరిద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డ్కెరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమ్జెంన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి. కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ చ్కెర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలను కుంటున్నారు. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్యాల గురించి పాఠాలు చెప్పడం కాదు. తెలంగాణలో ఏం జరుగుతుందో చూడాలన్నారు. రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించి పార్టీ ఫిరాయింపులు జరిగాయి. పీఏసీ చ్కెర్మన్ నియామకం కూడా అలాగే జరిగింది. వీరీరు మాపై విసిరే రాళ్లే అధికారంలోకి బీఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు. 16వ ఆర్థిక సంఘం గురించి వీరీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయ–ుతంగా బలమైన వాదనను వినిపించాం. ఆంధ్రా నాయకుల వీరీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ స్వామిని, యాదాద్రి నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అని రేవంత్ అన్నారు. మరి దానికి ఏమని సమాధానం చెబుతారు. పీఏసీ చ్కెర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా ఇది జరిగింది. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో నీ పెత్తనం ఏంటని అరికెపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. దానికి సమాధానంగానే కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్పా? సెటిలర్ల వీరీద కౌశిక్ కామెంట్ చేయలేదు. ముందు రెచ్చగొట్టింది గాంధీ. ఆయనకు చెప్పిన సమాధానం అది'అని హరీశ్ రావు తెలిపారు. గురువారం జరిగిన తొక్కిసలాటతో తనకు భుజం నొప్పి మొదల్కెందని.. డాక్టర్లు ఎమ్మార్కె స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ సూచించారని హరీశ్ వివరించారు.

## శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు. కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదల్కెనప్పటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదేపదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేవిరీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేవిరీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీసులు షాక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.



## తోడేళ్లకు తోడు.. చిరుతల దాడి

### యూపిలో నిద్రలేని గ్రామాలు

**లక్నో, సెప్టెంబర్ 13 :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాను తోడేళ్ల గుంపు వణికిస్తోన్న తరుణంలో బిజ్నోర్ జిల్లా ప్రజల గురించి ఓ విషయం వెలుగులోకి వచ్చింది. జనావాసాల సమీపంలో చిరుతల సంచారం, దాడుల కారణంగా వారంతా ఏడాదిన్నరగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. 85 గ్రామాల్లో 60వేల మంది ప్రజలను చిరుతలు వణికిస్తున్నాయి. బిజ్నోర్ సమీపంలో 500వరకు చిరుతలు ఉన్నాయని యూపీ అటవీ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. బిజ్నోర్‌కు చెందిన పిలానా ప్రాంతం ఎప్పుడూ జనాలతో కళకళలాడుతూ ఉండేది. ఇప్పుడు వారంతా సాయంత్రం ఐదుకాగానే ఇంటికి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. మా ఊరికి 15 కి.మీ.దూరంలో దట్టమైన అడవిలో చిరుతలు ఉంటాయి. అదేం మాకు కొత్త విషయం కాదు. కానీ 2023లో మా ప్రాంతంలో జరిగిన చిరుతదాడితో పరిస్థితి మొత్తం మారిపోయింది. ఆ దాడులు సర్వసాధారణమవడం తో మా జీవనశైలి తారుమారయిందని స్థానికుడు ఒకరు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆ ఒక్క గ్రామం పరిస్థితి మాత్రమే కాదని గుర్తించిన అధికారులు బిజ్నోర్‌లోని సుమారు 85 గ్రామాలను హైపర్ సెన్సిటివ్ కేటగిరీలోకి చేర్చారు. అవన్నీ అటవీ ప్రాంతానికి 8 కి.మీ. నుంచి 15 కి.మీల దూరంలోనే ఉన్నాయి. మ్యాన్ ఈటర్ చిరుతలను బంధించేందుకు కట్టుదిట్ట చర్యలు చేపడుతున్నప్పటికీ.. స్థానికులకు మాత్రం ఇంతవరకు ఎలాంటి ఊరట లభించలేదు. వాటిని బంధించేందుకు 107 పంజరాలను ఏర్పాటు చేశారు. పొలాలకు వెళ్లేప్పుడు ఒక్కరే వెళ్లొద్దని, ఫోన్లు, రేడియోల్లో పెద్ద శబ్దంతో పాటలు పెట్టుకోవాలని అటవీ శాఖ అధికారులు సూచించారు. చీకట్లో బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ ప్రయత్నాలన్నీ కొనసాగుతున్నప్పటికీ.. ఆగస్టు 29న మరో వ్యక్తి మ్యాన్ ఈటర్ చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. దాంతో ఏడాదిన్నర కాలంలో మృతుల సంఖ్య 25కు చేరడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇదిలా ఉంటే.. మరోపక్క తోడేళ్ల దాడులు ఉత్తరప్రదేశ్‌లో కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. దాంతో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం 'ఆపరేషన్ భేడియా' పేరిట వాటిని బంధిస్తోంది. వీటి దాడుల్లో బహరాయిచ్ జిల్లాలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయారు.



## తెలంగాణ ఎమ్మెల్యేలకు విలువ లేదా?

- తిరుమలలో లేఖలు ఎందుకు అంగీకరించరు
- బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్

**తిరుమల, ప్రజానావ:** తిరుమల శ్రీవారి దర్శనానికి తెలంగాణ ఎమ్మెల్యేల సిఫారసు లేఖలపై భక్తులను అనుమతించాలని ఏపీ సీఎం చంద్రబాబును ఆదిలాబాద్ బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. తెలంగాణలో తితిదే నిర్వహించే కార్యక్రమాలను పెంచాలని కోరారు. ఇదే విషయాన్ని గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో తితిదే కల్యాణ మండపాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారని పాయల్ శంకర్ తెలిపారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు చొరవ చూపి తమ రాష్ట్రంలో తితిదే కార్యక్రమాలు నిర్వహించేలా నిధులు కేటాయించాలని కోరారు. ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. మరోవైపు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## స్కూళ్లకు వరుస సెలవులు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. శనివారం నుంచి స్కూళ్లకు వరుసగా సెలవులను ప్రకటించింది. కొన్ని రాష్ట్రాల్లో 4 రోజులు సెలవు ఉంటే.. మరికొన్ని రాష్ట్రాల్లో 5 రోజులు ఉన్నాయి. ఇక మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రం విద్యార్థులకు వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. సెప్టెంబర్ నెల 14వ తేదీ రెండో శనివారం కావడం వల్ల స్కూళ్లకు సెలవు. ఇక 15వ తేదీ ఆదివారం కావడం వల్ల వరుసగా 2 రోజులు సెలవులు. అలాగే.. 16న మిలాద్ ఉన్ నబీ కాబట్టి.. ఆ రోజు సెలవు ఉంటుందనీ, 17న వినాయక నిమజ్జనోత్సవం కారణంగా ఆ రోజు కూడా సెలవు ఉండటం వల్ల వరుసగా 4 రోజులు సెలవులు వస్తాయని విద్యార్థులు భావించారు. అయితే.. తెలంగాణ ప్రభుత్వం ఒక సెలవును రద్దు చేసింది. ఈనెల 14, 15 వ తేదీల్లో సెలవులు అలాగే ఉన్నాయి. కానీ, 16న మిలాద్ ఉన్ నబీ పండుగ తేదీ మారింది. ఈ పండుగను 16న కాకుండా 17న జరుపుకోనున్నారు. దాంతో ప్రభుత్వం కూడా 16వ తేదీన సెలవును రద్దు చేసి.. 17వ తేదీన ఇస్తున్నట్లు ప్రకటించింది. విషయం ఏంటంటే నెలవంక 16న కనిపించినట్లయితే అదేరోజు సెలవు ఉండనుంది. దీంతో వరుసగా నాలుగు రోజులు సెలవులు ఉండనున్నాయి.

# జాతీయ ఓబీసీలో చేర్పించాలి



**ఎన్సీబీసీ చైర్మన్ హన్సరాజ్ అహిర్ ను కలిసిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు**

**కాగజ్‌నగర్, ప్రజానావ:** హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ఎన్సీబీసీ సమీక్షా సమావేశానికి హాజరైన జాతీయ వెనకబడిన తరగతుల సంఘం చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ ని మర్యాద పూర్వకంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీశ్‌బాబు కలిశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కులస్తులను జాతీయ ఓబీసీ లిస్టులో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ త్వరలో మీకల సాకారమవుతుందని హామీ ఇచ్చారు.



## ముగింపు దశకు చేరుకున్న
# గణేశ్ ఉత్సవాలు


- 25వేల మంది పోలీసులతో నిమజ్జన బందోబస్తు
- 17న నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు
- 1.30 గంటలకల్లా ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం
- అధికారులతో సమీక్షించిన సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్, ప్రజానావ:** నగరంలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. ఇప్పటికే అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఖైరతాబాద్ మహాగణపతిని మధ్యాహ్నం 1.30 గంటల్లోపు నిమజ్జనం చేసేలా నిర్వాహకులతో చర్చించామని.. దానికి వాళ్లు అంగీకరించారని తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని రకాల విగ్రహాలు కలిపి సుమారు లక్ష వరకు ఉండొచ్చన్నారు. 17న వేల సంఖ్యలో విగ్రహాలు నిమజ్జనం కానున్నాయన్నారు. తిలకించేందుకు పెద్ద ఎత్తున నగరవాసులు హుస్సేన్‌సాగర్ పరిసరాలకు వస్తారని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని సీపీ వివరించారు. ఇకపోతే గణేశ్ ఉత్సవాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే అనేక వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. ఈనెల 17న ఖైరతాబాద్ మహాగణపతితో పాటు పెద్ద సంఖ్యలో వినాయక విగ్రహాలు నిమజ్జనాలు జరుగనున్నాయి. ఇందుకోసం పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా గణెళిష్ నిమజ్జనం ఏర్పాట్లపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ... గణెళిష్ నిమజ్జనానికి 25 వేల మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో గణేశ్ నిమజ్జనం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలలోపు పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ఏడాది అదనంగా 10 శాతం వినాయక విగ్రహాలు ఏర్పాటు అయ్యాయన్నారు. అన్నిరకాల విగ్రహాలు కలిపి దాదాపు లక్ష వరకు ఉండొచ్చన్నారు. నాలుగు రోజులుగా హుస్సేన్‌సాగర్‌లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 17న వేల సంఖ్యలో వినాయక విగ్రహాల నిమజ్జనం అవుతాయని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. గణెళిష్ నిమజ్జన శోభాయాత్రల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీసులు శుక్రవారం కీలక నిబంధనలు ప్రకటించారు. నిమజ్జనం రోజున పాటించాల్సిన ముందస్తు నియమాలను వెల్లడించారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలను తీసుకెళ్లడానికి అవసరమైన వాహనాన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున సౌత్ జోన్ పరిధుల నుంచి విగ్రహాలను తీసుకెళ్లేవారు ముందుగానే బయలుదేరాలని, వాహనానికి ఏసీపీ కేటాయించిన నంబర్‌ను ప్రదర్శించాలని తెలిపారు. ఇకపోతే ఒక గణెళిష్ విగ్రహానికి ఒక వాహనం మాత్రమే అనుమతి ఉంటుంది. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్‌ను అమర్చకూడదు. నిమజ్జనం రోజు వాహనాలపై డీజేతో కూడిన మ్యూజికల్ సిస్టమ్‌కు అనుమతి లేదు. రంగులు చల్లుకునేందుకు కాన్ఫెట్టి తుపాకులను ఉపయోగించకూడదు. విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంలో మద్యం లేదా మరేదైనా మత్తుమందులు సేవించిన వ్యక్తులకు అనుమతి ఉండదు. రోడ్డుపై వాహనం వెళ్లేటప్పుడు ట్రాఫిక్‌ను ప్రభావితం చేయకూడదు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకూడదు విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనం ఇతర వాహనాలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా మార్గంలో ఆపకూడదు. అప్పటి పరిస్థితులను బట్టి పోలీసు అధికారులు ఇచ్చే ఆదేశాల మేరకు వాహనాల కదలికలు ఆధారపడి ఉంటాయి. ఊరేగింపులో ఎవరూ కర్రలు/కత్తులు, కాల్చులు ఆయుధాలు, మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను తీసుకెళ్లకూడదు. జెండాలు లేదా అలంకారాల కోసం ఉపయోగించే కర్రలు 2 అడుగుల కంటే ఎక్కువ పొడవు ఉండకూడదు. వెర్మిలియన్, కుంకుమ లేదా గులాల్‌లను బాటసారులపై వేయకూడదు. ఊరేగింపులో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు/రెచ్చగొట్టే ప్రసంగాలు/నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించకూడదు. జనాలలో ఏ వర్గానికి చెందిన వారి మనోభావాలను దెబ్బతీసే ఇతర రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకూడదు. ఊరేగింపు సమయంలో బాణాసంచా ఉపయోగించకూడదు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలను పాటించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## ప్రాంతీయ విభేదాలు
# సృష్టిస్తున్న కౌశిక్ రెడ్డి

**పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ విమర్శ**


**హైదరాబాద్, ప్రజానావ:** ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ విమర్శించారు. భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై గాంధీ మరోసారి స్పందించారు. భారాస కౌశిక్‌రెడ్డికి ఏమైనా పదవి ఇచ్చిందా? నాతో మాట్లాడటానికి భారాసలో ఎవరూ లేరా? అని ప్రశ్నించారు. దేశ మహిళలను అవమానించేలా చీర, గాజుల గురించి మాట్లాడారు. నీ ఇంటికి వస్తా.. కండువా వేసి తీసుకెళ్తా అంటే అర్థమేంటి? ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తావా? కౌశిక్‌రెడ్డి రౌడీయిజం చేయడం దేనికి? తీరు మార్చుకోవాలి. అతను రెచ్చగొట్టినందుకే నేను అలా మాట్లాడాల్సి వచ్చింది. మాపైనే భారాస నేతలు దాడి చేశారు. మేము ఒక్కరిపై కూడా దాడి చేయలేదు. నీ ఇంటికి వస్తే ఏం చేశావు.. రాళ్లు రువ్వావు, పూల కుండీలు విసిరావు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నా



గురించి పూర్తిగా తెలుసు. అందుకే మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. కేసీఆర్ అంటే ఎప్పటికీ నాకు గౌరవమే. కేసీఆర్ మమ్మల్ని ఆదరించారు, ఆశీర్వదించారు. కానీ, కౌశిక్ రెడ్డి వంటి వాళ్లు ఉంటే పార్టీకి చెడ్డపేరు వస్తోంది. నోటికి అదుపులేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు. అలాంటి వారి వల్లే అధికారాన్ని కోల్పోయాం. కౌశిక్‌రెడ్డి వల్ల కేసీఆర్ గొప్ప మనస్తత్వానికి, గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు వస్తుందని గాంధీ అన్నారు.

# ఎట్టకేలకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఊరట

- మద్యం కేసులో సుప్రీం బెయిల్ మంజూరు
- సీఎంగా విధుల నిర్వహణపై షరతులు విధింపు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13 :** ఎట్టకేలకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ దక్కింది. సుప్రీం బెయిల్ మంజూరు చేసింది. మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహార్ జైలు నుంచి బయటకు రానున్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. రూ.10లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ మంజూరుచేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయొద్దని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ అరెస్టుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే.. వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైందే అయినప్పటికీ.. చేసిన సమయం మాత్రం సరిగా లేదు. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ అరెస్టు చేయడం సమంజసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతీ వ్యక్తికి 'బెయిల్ అనేది నిబంధన.. జైలు మినహాయింపు'గా ఉండాలి అని మరోసారి వెల్లడించింది. సీబీఐ పంజరంలో చిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యానించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఈడీ కేసులో ఊరట లభించినప్పటికీ.. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విడుదలయ్యారు.

# అరికెపూడి గాంధీ ఇంటి వరకు ర్యాలీకి పిలుపు

- ఎక్కడిక్కడే బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్
- కోకాపేటలో హరీశ్‌రావును ఇంట్లోనే నిర్బంధం



**హైదరాబాద్, ప్రజానావ:** బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మొదలైన చర్చ కొనసాగుతూనే ఉంది. వరుసగా రెండో రోజూ వ్యవహారం సాగింది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో పలువురు భారాస నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ఇంటికి ర్యాలీగా వెళ్లి సమావేశం నిర్వహిస్తామని భారాస నేతలు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. కోకాపేటలోని నివాసంలో మాజీ మంత్రి హరీశ్‌రావును గృహనిర్బంధం చేశారు. గురువారం సీపీ కార్యాలయం వద్ద జరిగిన తోపులాటలో తన భుజానికి గాయమైందని.. ఆస్పత్రికి వెళ్తానని ఆయన చెప్పగా పోలీసులు నిరాకరించారు. తామే ఆస్పత్రికి తీసుకెళ్తామంటూ అడ్డుకున్నారు. హరీశ్‌రావు నివాసం లోపలికి వెళ్లకుండా మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారిద్దరినీ అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. మరోవైపు శ్రీనగర్ కాలనీలోని ఇంట్లో సబితా ఇంద్రారెడ్డిని, వెస్ట్ మారేడ్‌పల్లిలోని నివాసంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్టు చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గృహనిర్బంధం చేశారు. కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే వివేకానంద నివాసం, క్యాంపు ఆఫీసు వద్ద పోలీసులు మోహరించారు. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇంటి నుంచి భారాస నేతలు ర్యాలీగా బయల్దేరాలని నిర్ణయించారు. దీంతో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి నివాసాల వద్ద కూడా భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అరెకపూడి గాంధీ నివాసానికి బయల్దేరిన కౌశిక్‌రెడ్డి, శంభీపూర్ రాజును పోలీసులు అడ్డుకున్నారు. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఇంటికి వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని.. దానం నాగేందర్‌ను ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. అక్కడికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోకాపేటలోని హరీష్ రావు నివాసంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనను కలవడానికి వస్తున్న బీఆర్ఎస్ నేతలను ఎవరినీ అనుమతించడం లేదు. మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్సీ శంభీపూర్ నివాసానికి బయలుదేరిన మల్లారెడ్డిని ఇంటి వద్దనే పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పలువురు బీఆర్ఎస్ నేతలను అరెస్టులు చేశారు. హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తు అరెస్టులు చేశారు. కరీంనగర్ నగర అధ్యక్షుడు హరిశంకర్, జగిత్యాల మాజీ జెడ్పీ చైర్మన్ భర్త సురేష్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ప్రవీణ్‌లను అరెస్టులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యేపై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి

**ట్రాఫిక్ వలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లు**
**అధికారులకు సిఎం రేవంత్ సూచన**

**హైదరాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ సిటీలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న క్రమంలో క్రమబద్దీకరణకు చర్యలు తీసుకుంటున్నా ఫలితం ఇవ్వడం లేదు. ఉదయం, సాయంత్రం సమయాల్లో కాలనీల్లోనూ ట్రాఫిక్ జాం అవుతుంది. వాహనాల సంఖ్య కూడా భారీగా పెరుగుతున్నది. ఈ క్రమంలోనే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు.. వాహనాలు సాఫీగా సాగేందుకు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేస్తున్నది. హైదరాబాద్ సిటీలో ఫుత్ పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, పరిశుభ్రత, ట్రాఫిక్ అంశాలపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయటంలో.. ట్రాన్స్ జెండర్లను వాలంటీర్లుగా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సూచించారు. హోంగార్డ్స్ తరహాలో వారికి ఉపాధి అవకాశాలను కల్పించే అంశంపై పరిశీలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ట్రాఫిక్ వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ఆసక్తిగా ఉన్న ట్రాన్స్ జెండర్ల వివరాలు సేకరించాలని.. వారి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి. ఆర్అండ్‌బీ టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దన్నారు సీఎం. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారాయన. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15రోజుల్లోగా అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.



## సీఎం సహాయనిధికి
# విరాళాల వెల్లువ

**రేవంత్‌ను కలిసి చెక్కులు అందచేత**

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని పలువురు కలిసి వరదసాయంపై తమవంతుగ ఆచెక్కులను అందచేశారు హిందూపూర్ టీడీపీ ఎమ్మెల్యే, హీరో బాలకృష్ణ చిన్న కుమార్తె తండ్రి తరఫున 50 లక్షల చెక్కును అందించారు. శుక్రవారం మధ్యాహ్నం.. బాలయ్య కుమార్తె తేజస్విని.. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వరదలు వచ్చాయి. బాధితులకు అండగా 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు బాలకృష్ణ. ఈ మేరకు ఆ వరద సాయం చెక్కును.. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తేజస్విని స్వయంగా అందించారు. నాన్న తరఫున ఈ సాయం అందించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ఏపీకి కూడా 50 లక్షల సాయం ప్రకటించారు బాలయ్య. ఇదిలావుంటే ముఖ్యమంత్రి సహాయనిధికి ఎఎంఆర్ ఇండియా కంపెనీ రూ.కోటి విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కంపెనీ ఎండీ మహేష్ కుమార్ రెడ్డి చెక్ ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళంగా వాక్సెన్ యూనివర్సిటీ అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన యూనివర్సిటీ వ్యవస్థాపకులు ప్రవీణ్ కె పూల చెక్‌ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి వెస్ట్రన్ కన్‌స్ట్రక్షన్ రూ.కోటి విరాళంగా అందించింది. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి చెక్‌ను ఆర్.సుదర్శన్ రెడ్డి, ఏ.పీ. సంజయ్ రెడ్డిలు అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 కోట్లు విరాళంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ అందచేసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి చెక్‌ను అందజేసారు. మంత్రి పొంగులేని శ్రీనివాసులరెడ్డి, మరో సీనియర్ నేత జితేందర్ రెడ్డి సైతం ఈ సమావేశంలో ఉన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

4 శనివారం
14 సెప్టెంబర్ 2024



# బీఆర్ఎస్ అసంతృప్తులపై బీజేపీ నజర్

## మెల్లగా ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు

**హైదరాబాద్, ప్రజానావ:** పలు జిల్లాల్లో గులాబీదళం బీఆర్ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈటెల రాజేందర్ ఈ విషయంలో గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కొందరు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. జోగు రామన్న.. చురుకుగా ఉండడం లేదు. ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న పరిణామాలపై పార్టీ వర్గాలు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాయి. ఇటీవల బాల్క సుమన్ ముఖ్య అనుచరుడు పార్టీని వీడారు. అలాగే ఢిల్లీలో మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ ఎస్. వేణుగోపాలా చారి కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. ఏలేటి మహేశ్వర రెడ్డి ఇలాంటి వారిని దగ్గరుకు తీస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. పదవులు లేకుండా, ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది. ఈ నేపథ్యంలోనే పలువురు బీఆర్ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతోపాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం. పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు.

# పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు

## ఖలీస్తాన్ మద్దతుదారుల కూపీ లాగేందుకు చర్యలు

**చండీఘఢ్, సెప్టెంబరు 13 :** పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఏ) శుక్రవారం దాడులు నిర్వహించింది. పంజాబ్‌లోని మోగా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, జలంధర్‌లో ఈ దాడులు జరిగాయి. కెనడాలోని ఒట్టావాలోని భారత హైకమిషన్‌పై ఖలిస్తాన్ మద్దతుదారులు దాడికి సంబంధించి ఈ దాడి జరిగింది. ఈ వ్యవహారంపై గతేడాది జూన్‌లో ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పంజాబ్‌లోని ఖండూర్ సాహిబ్‌కు చెందిన స్వతంత్ర ఎంపీ అమృత్ పాల్ సింగ్ బావ అమర్ జోత్ సింగ్ నిందితుడు. మార్చి 2023లో కెనడాలోని ఒట్టావాలోని భారత హైకమిషన్ వద్ద ఖలిస్తాన్ మద్దతు దారులు భారత వ్యతిరేక నినాదాలు చేయడం, కమిషన్ గోడపై ఖలిస్థాన్ జెండాలు వేయడం, హ్యాండ్ గ్రెనేడ్‌లు విసిరి నిరసన తెలిపారని ఎన్ఐఏ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. గతేడాది ఒట్టావాలోని హైకమిషన్‌పై దాడి తర్వాత భారత్, కెనడా మధ్య సంబంధాల్లో చీలిక ఏర్పడింది. ఈ విషయం ఎంతగా పెరిగిందంటే, భద్రతను పేర్కొంటూ కెనడాలోని 41మంది దౌత్యవేత్తలను భారత్ వెనక్కి పిలిపించింది, దీనికి ప్రతిస్పందన గా కెనడా కూడా తన దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. కొంత కాలం తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి వచ్చాయి. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత్‌పై నిందలు వేయాలని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రయత్నించడంతో ఈ నిరసనలు చెలరేగాయి. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జూన్‌లో బ్రిటిష్ కొలంబియాలోని గురుద్వారా వెలుపల నిజ్జర్‌ను కాల్చి చంపడం గమనార్హం. కెనడా, బ్రిటన్, యుఎస్ రాయబార కార్యాలయాలతో సహా వివిధ ప్రదేశాలలో నిరసనలు జరిగాయి. ఖలిస్థాన్ అనుకూల నిజ్జర్‌ను భారతదేశం చంపిందని ఆరోపించింది.

# రీల్స్ మోజులో ప్రాణం కోల్పోయిన కుటుంబం

## రైలు పట్టాలపై రీల్స్ చేస్తూ.. ప్రమాదంలో మృతి

**లక్నో, సెప్టెంబరు 13 :** సోషల్ మీడియాలో వైరల్ అయ్యే ప్రయత్నాలు చేస్తూ చాలా మంది తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా రీల్స్ చేస్తూ ఓ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. రైలు పట్టాలపై రీల్స్ వేసేందుకు ప్రయత్నించి ప్రమాద వశాత్తు జరిగిన ప్రమాదంలో ఆ కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. భార్యాభర్తలతో పాటు వారి మూడేళ్ల కొడుకు కూడా చనిపోయాడు. పోలీసులు, బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లా లహర్‌పూర్‌కు చెందిన మహ్మద్ అహ్మద్ (26), నజీన్ (24) భార్యాభర్తలు. వీరికి అబ్దుల్లా అనే మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. లఖింపూర్ ఖిరి జిల్లాలోని హర్‌గావ్ సమీపంలోని క్యోతి అనే గ్రామంలో జరిగిన శుభ కార్యక్రమానికి అహ్మద్ తన భార్య, కొడుకుతో కలిసి హాజరయ్యారు. బుధవారం ఉదయం ముగ్గురు సమీపంలోని రైలు పట్టాలపైకి వచ్చారు. ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేయడం వారికి అలవాటు. ఇంటి సమీపంలోని రైల్వే బ్రిడ్జి వద్దకు ముగ్గురు బైక్‌పై వచ్చారు. ఆ తర్వాత అహ్మద్, నజీన్, అబ్దుల్లా ట్రాక్స్ పైకి వచ్చి రీల్స్ చేశారు. రీళ్ల లోకంలో మునిగి



తేలుతున్న వారు తమ వెనుకే రైలు వస్తున్నట్లు గమనించలేదు. రీల్స్ చేస్తున్న వారిలో ముగ్గురిని లక్నో నుంచి మైలాన్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు ఢీకొట్టింది. వేగంతో రైలు ఢీకొనడంతో ముగ్గురు రైలు పట్టాలపైనే మృతి చెందారు. వారి శరీరాలు ఛిద్రమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను పరిశీలించారు. పక్కనే సెల్ ఫోన్ కనిపించింది. ఫోటోలు, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలు తీస్తుండగా ప్రమాదం జరిగినట్లు నిర్ధారించారు. అనంతరం పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మళ్లీ వరిసాగుకే రైతుల మొగ్గు

## పంట విస్తీర్ణం పెరిగినా అందని రుణాలు ప్రైవేట్ రుణాలతో నెట్టుకొస్తున్న రైతాంగం

**నిజామాబాద్, ప్రజానావ:** జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదన్న విమర్శలు ఉన్నాయి. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50 శాతం రుణాలను కూడా పంపిణీ చేయలేదని ఆరోపిస్తున్నారు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు. జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయట పడింది. ఈ వానకాలంలో అత్యధికంగా వరిసాగు రైతులు చేశారని అధికారులు తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటల కన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. అత్యధికంగా వర్షాలు పడడం, శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులునిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగానికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు.

# రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్టులు

## ప్రజాపాలనలో ప్రతిపక్షాలపై దాడులు దారుణం ఎమర్జెన్సీ రోజులను అమలవుతున్నాయన్న కేటీఆర్

**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ అరెస్టులు చేసి.. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సమావేశం పెట్టుకుంటే ముఖ్యమంత్రికి వెన్నులో వణుకెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలంటే సర్కారుకు ఎందుకింత భయమో చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల్ని గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేటీఆర్ చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వదిలేసి బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం జులుం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రశ్నిస్తే చాలు ప్రజాప్రతినిధులపై




కూడా దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులకు దిగే సంస్కృతిని తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా ప్రవర్తిస్తామంటే బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని.. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసిన తమ పార్టీ నేతల్ని బేషరతుగా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# రష్యాలో గూఢచర్యం ఆరోపణలు

## ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తల బహిష్కరణ

**మాస్కో, సెప్టెంబరు 13 :** గూఢచర్యం ఆరోపణలతో మాస్కోలోని ఆరుగురు బ్రిటన్ దౌత్యవేత్తలను బహిష్కరించినట్లుగా రష్యా భద్రతాధికారులు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... బ్రిటన్ రాయబార కార్యాలయంలోని ఆరుగురు దౌత్యవేత్తలు రష్యాకు సంబంధించిన సైనిక, పాలనాపరమైన సమాచారాన్ని తమ శత్రు దేశాలకు చేరవేస్తున్నట్లుగా ఆధారాలు లభ్యమయ్యాయి. దీనివల్ల రష్యన్ ఫెడరేషన్ భద్రతకు ముప్పు పొంచి ఉన్నట్లుగా భావించి వెంటనే వారి అక్రిడిటేషన్లు రద్దు చేసినట్లు మాస్కో అధికారులు పేర్కొన్నారు. 'ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్ ఆఫ్ రష్యా బ్రిటిష్ ఎంబసీ రాజకీయ విభాగానికి చెందిన ఆరుగురు సభ్యులు గూఢచర్యానికి పాల్పడినట్లుగా ఆధారాలు సమర్పించింది. అయితే ఇప్ప టి వరకు లండన్‌కు, రష్యాకు మధ్య ఉన్న స్నేహపూర్వక చర్యల కారణంగా వారిపై చర్యలు తీసుకోకుండా దౌత్యవేత్తలను బహిష్కరించాం' అని రష్యన్ అధి కారులు పేర్కొన్నారు. ఈవిషయంలో ఇతర బ్రిటన్ దౌత్య వేత్తల ప్రమేయం ఉందని తెలిస్తే వారిని కూడా బహిష్క రిస్తామని పేర్కొన్నారు. మాస్కోలోని బ్రిటీష్ రాయబార కార్యాలయం దౌత్య ఒప్పందాల గురించే కాక దేశానికి నష్టం కలిగించే గూఢచర్య కార్యకలాపాలకు పాల్పడుతుం డటంతో పాటు దేశ ప్రజలకు హాని కలిగించాలనే ఉద్దేశపూర్వక చర్యలకు ఒడిగడుతున్నట్లుగా రష్యా విదేశాం గ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై మాస్కోలోని బ్రిటన్ రాయబార కార్యాలయం నుంచి ఎటువంటి స్పం దన లేదు. స్పందించలేదు. కాగా గూఢచర్యం ఆరోపణలతో రష్యా రాయబార కార్యాలయంలోని రక్షణ వ్యవహారాలను పర్యవేక్షించే ఓ అధికారిని బ్రిటన్ ఇటీవల బహిష్క రించింది. తమ దేశంలో రష్యా నిఘా కార్యకలాపాలను ఈ అధికారి పర్యవేక్షిస్తున్నారని బ్రిటన్ హోంశాఖ కార్యాలయం తెలిపింది. ఈవిషయంలో చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించినట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం
14 సెప్టెంబర్ 2024




## రాష్ట్రస్థాయి హ్యాడ్‌బాల్ పోటీలకు ఎంపిక

**ఆసిఫాబాద్ టౌన్, ప్రజానావ:** ఈ నెల 14 నుంచి 16 వరకు హనుమకొండలోని జె ఎన్ ఎస్ స్టేడియంలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీలకు సెయింట్ మేరీస్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న రామగిరి వేదంత్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ లిబిన్, కరస్పాండెంట్ సిస్టర్ అని మాథ్యూ తెలిపారు. వేదంత్ ను పీఈటీలు కడతల రాకేశ్, బొమ్మకంటి కిరణ్, ఆర్ అర్చన కుమారి, ఆత్రం బద్రి , క్లాస్ టీచర్ పసల థామస్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

• బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతిపత్రం అందజేత



**నేరడిగొండ, ప్రజానావ:** విద్యాశాఖలో సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ,భోజన్న యాదవ్ ప్రధాన కార్యదర్శిజాదవ్ కవిత కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,రెగ్యులర్ బేసిక్ పే కల్పించి న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో గత సంవత్సరం సెప్టెంబర్ 13 న హనుమకొండ ఏకాశీల పార్క్ వద్దకు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. సమగ్ర శిక్షలో అంకిత భావంతో పనిచేస్తూ భావితరానికి బంగారు బాటలు వేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. కనీస ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తూ అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నామన్నారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్షా మన రాష్ట్రంలోని విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గతంలో మేము గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి అనేక మార్లు తమ సమస్యలను విన్నవించామని తెలిపారు. అయినా తమ సమస్యలు నెరవేరకపోగా ఎటువంటి ప్రయోజనలు పొందకుండానే అనేక మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల సత్వర పరిష్కారానికి తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

### ఉద్యోగుల డిమాండ్లు:

సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చెయ్యాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ఉద్యోగభద్రత (ఎంటిఎస్) కల్పించాలి. ప్రతి ఉద్యోగికీ జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5 లక్షల సౌకర్యం కల్పించాలి. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలి. 61 ఏండ్లు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి.మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి తమకు న్యాయం చేయాలని ఈ మేరకు వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా సంఘం నాయకులు పాల్గొన్నారు.




## మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన

**ఆసిఫాబాద్ టౌన్, ప్రజానావ:** అసిఫాబాద్ సీహెచ్సీ దవాఖానలో లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ,పేషెంట్ కేర్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 3నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ మాట్లాడుతూ కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నాలుగు రోజుల నుంచి ఆందోళనలు చేపట్టిన ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. కార్మికులకు మూడు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ గుర్తింపుకార్డ్ తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్మికులు మురళి, హరీశ్, మమత, నీల, గుణవంతరావు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకే రక్షణ లేనప్పుడు సామాన్యుల పరిస్థితి?

• ప్రజా పాలన అంటే ప్రజాప్రతినిధులపై దాడులు, అరెస్టులేనా?
• బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ • హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**నేరడిగొండ, ప్రజానావ:** ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యేలకే రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రభుత్వాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రశ్నించారు. గురువారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, అతని అనుచరులు చేసిన దాడి.. పోలీసులు పట్టించుకోకుండా వ్యవహరించారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, ఇతర ముఖ్య నేతల అక్రమ అరెస్టును ఖండిస్తూ వారికి మద్దతుగా హైదరాబాద్ కు కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో వెళ్లనున్నారనే సమాచారంతో శుక్రవారం ఎలాంటి ఉద్రిక్తతకు దారి తీయకుండా ముందస్తుగా పోలీసులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్తోపాటు ప్రజాప్రతినిధులను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమన్నారు.. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఖూనీ అపోయిందని ప్రజాస్వామ్య బద్ధంగా ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తికే రాష్ట్రంలో భద్రత లేదని... కాంగ్రెస్ గుండాలు పట్టపగలే ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడం సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గు చేటు అని పేర్కొన్నారు. ఈ విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని, ఇలాంటి పరిణామాలు రాష్ట్రానికి మంచివి కాదన్నారు. మొన్న అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బహిరంగంగా తీవ్ర పదజాలంతో దూషించారని, ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేయడాన్ని ఎలా చూడాలన్నారు. గత 70 సంవత్సరాల చీకటి రోజులు అల్లర్లు రాష్ట్రంలో 10 ఏండ్ల తర్వాత మళ్ళీ కనిపిస్తున్నాయని, ఇది సరైన పద్దతి కాదని హితవు పలికారు. ఇక రేవంత్ రెడ్డి అభివృద్ధికి బదులు అల్లర్లు సృష్టిస్తున్నారని ఆరోపించారు. తమ నాయకులకు మద్దతుగా వెళితే మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేయడం సమంజసం కాదని దీనిని తీవ్రంగా సూచించారు. మాజీ ఎంపీపీలు సజన్ రాథోడ్, ప్రితం రెడ్డి, ఆయా మండలాల నాయకులు ఉన్నారు.





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గాంధీనగర్‌లో వినాయకుడి విగ్రహానికి నాణేల హారం వేస్తున్న చిన్నారులు.
– వేములవాడ, ప్రజానావ



# భగీరథ నీరు తాగేదెలా?

మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కింద అపరిశుభ్రత
నీటిని పైకి ఎక్కించే వాల్ వద్దే నిల్వ ఉన్న మురుగు నీరు
భగీరథ నీరు తాగడానికి జంకుతున్న స్థానికులు

**నేరడిగొండ, ప్రజానావ:** నేరడిగొండ గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కింద అపరిశుభ్రత నెలకొంది. మురుగు నీరు,వాల్ ద్వారా లీకైన నీరు నిల్వజజ పిచ్చి మొక్కలు పెరగడం వల్ల వాటర్ ట్యాంక్ ప్రాంతం అధ్వానంగా తయారైంది. అది చూసిన జనం మిషన్ భగీరథ నీటిని తాగడానికి జంకుతున్నారు. దీపం అందరికి వెలుగు చూపిస్తుంది. కానీ తన కింద చీకటి ఉన్నట్లు అన్నట్టు చందంగా మండలంలోని వాంకిడి గ్రామంలో మిషన్ భగీరథ నిర్వహణ సాగుతుంది.స్థానిక అధికారులు అటువైపు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజల ప్రాణాలు అధికారులకు లెక్కలేకుండా పోయింది. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు దృష్టి సారించి సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతు భరోసా అందేదెన్నడో..?

సాయం కోసం రైతుల ఎదురు చూపులు
రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న



**నేరడిగొండ (బోథ్), ప్రజానావ:** బోథ్ మండలం కేంద్రంలో ఖరీఫ్ సాగు కాలం ముగుస్తున్నారైతు భరోసా సాయం అందకపోవడంతో రుణమాఫీ కాని రైతులు గోస పడుతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలో రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇంకా 17 రోజుల్లో ఖరీఫ్ పంట ముగుస్తుందని, అక్టోబర్ నుంచి యాసంగి పంటల సాగు ప్రారంభం కాబోతున్నదని తెలిపారు. గత ప్రభుత్వం రెండు పంటలకు విడుతలా వారీగా ప్రతి రైతుకి ఒక ఎకరాకు పది వేల రూపాయలను రైతు బంధు కింద నిధులను విడుదల చేందని తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఒక పక్క పంట రుణమాఫీ అందరి రైతులకు కాలేదని, మరో పక్క రైతు భరోసా నిధులు రాక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పులు తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఖరీఫ్టలో ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం 4 లక్షల85 వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్న లక్ష 64 వేల 124 మందికి రైతు భరోసా నిధులు అందితే కొంతవరకైనా ఉపశమనం కలిగేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రెండు లక్షల రూపాయల మాఫీ కోసం కాలయాపన చేస్తున్నట్లు కనిపిస్తున్నదని ఆరోపించారు. జిల్లాలోని వివిధ బ్యాంకుల్లో అప్పు తీసుకున్న రైతులకు సంబంధించి లక్ష 17 వేల ఖాతాలున్నాయని, ఆయా బ్యాంకుల్లో లో 90 వేల మంది రుణాలు తీసుకున్నట్లు వ్యవసాయశాఖ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే తెలుస్తుందన్నారు. మొదటి విడుతలో 18,821మంది రైతులకు 120.79 కోట్లు జమ చేసిందని, రెండో విడుతలో 17,647 మందికి 201.89 కోట్లను విడుదల చేసిందని తెలిపారు. మూడో విడుతలో 19,493 మంది రైతులకు 286.26 కోట్లను మాఫీ చేసిందని చెప్పారు. ప్రస్తుతం 55వేల 961 మంది రైతులకు 608.88 కోట్ల రూపాయల నిధులను మాత్రమే పంట రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నదని ఆరోపించారు. ఇంకా పంట రుణమాఫీ కానీ రైతులు 34039 మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతులకు ఆర్థిక భరోసా కల్పించేలా అప్పులను మాఫీ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట రైతులు ముస్కు రాజేశ్వర్, మల్లన్న, మోతిరామ్, శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
6
శనివారం
14 సెప్టెంబర్ 2024

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని భగత్‌సింగ్ కాలనీలో గణపతి లడ్డూను వేలం పాటలో రూ.73వేలకు దక్కించుకున్న నేనావత్ రామచందర్ నాయక్‌కు లడ్డూ బహుకరిస్తున్న బీజేవైఎం నగర అధ్యక్షుడు చిట్టబోయిన సందీప్ యాదవ్. ఇక్కడి వినాయకుడిని బీజేవైఎం నేత గందే అరుణ్ కుమార్ ప్రతిష్టించారు.

- ఖైరతాబాద్, ప్రజానావ





# నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

- భక్తి శ్రద్ధలతో వేడుకలు చేపట్టాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కలెక్టర్, ఎస్పీతో కలిసి సిరిసిల్ల పరిశీలన

**రాజన్న సిరిసిల్ల, ప్రజానావ:** ఈ నెల 17 వ తేదీన సిరిసిల్లలో నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలో నిమజ్జనోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు సిరిసిల్ల మానేరు తీరంలో చేస్తుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు.వేడుకలకు ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అధికారుల సూచనలు మండపాల నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పాటించి, సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, వేడుకలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి, సహకరించాలని కోరారు. మత్స్య శాఖ, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని విప్ సూచించారు.

### మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి ఈ నెల 17-09-2024 నుంచి 18-09-2024 వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. సిరిసిల్ల మానేరు తీరంలో బారికేడ్లు, టెంట్లు, నీటి వసతి, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్, క్రేన్లుకు కలిపి మొత్తం 62 మందిని, 10 మంది ఈతగాళ్ళు, వైద్య ఆరోగ్య శాఖ కేంద్రం, ప్రతి దానికి సంబంధించి సిబ్బందిని షిఫ్ట్ ల వారీగా నియమించారు. వారి పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారి నియమించారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, ముస్టిపల్లి, చిన్న, పెద్ద బోనాల, పెద్దూర్, సర్దాపూర్లో అధికారులను నియమించారు.

### జిల్లాలో 2200 విగ్రహాలు

జిల్లాలో మొత్తం 2200 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 400, వేములవాడ పట్టణంలో 300, ఆయా మండలాలు, గ్రామాల్లో కలిపి మొత్తం దాదాపు 2200 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని, వేడుకలు విజయవంతంగా ముగిసేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా, ఆర్డీవో రమేష్, డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసిల్దార్ ఎండీ షరీఫ్ మొహియొద్దీన్ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు పాటించాల్సిందే

### రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, ప్రజానావ:** గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందేనని, నిర్దేశించిన సమయానికి శాంతియుత వాతావరణంలో నిమజ్జనం పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం పట్టణ పరిధిలోని పలు గణేశ్ మండపాలను ఆయన పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవలన్నారు. నిమజ్జనం రోజు ఎట్టి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదని, నిర్దేశించిన సమయనికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.



వేములవాడ పట్టణం నాంపల్లి చెరువు, గుట్ట ప్రాంతాల్లో కొద్దికాలం నుంచి కోతులు ప్రజలపై దాడి చేస్తున్నాయి. దీంతో గ్రామస్తులంతా కలిసి శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నేత డా. వాసాల శ్రీనివాస్‌ను కలిసి సమస్య వివరించారు. ప్రజల సమస్యపై స్పందించిన వాసాల శ్రీనివాస్ కోతులు తిరగకుండా జేసీబీతో గుట్ట, చెరువు పరిసర ప్రాంతాల్లో గుబురుగా ఉన్న చెట్లను తొలగించి మొరం పోసి చదును చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రైతులు, బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- వేములవాడ, ప్రజానావ

రవీంద్ర భారతిలో శుక్రవారం రవాణా శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటూరి రమేశ్, బోదాస్ నాగార్జున, గుంజ ఆంజనేయులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

- ఖైరతాబాద్, ప్రజానావ



# శాంతి భద్రతలతో పాటు వైద్య శిబిరాలు అభినందనీయం

- గ్రామాలు ఆరోగ్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మానాలలో ఉచిత వైద్య శిబిరం



**రుద్రంగి, ప్రజానావ:** పోలీసుల ఆధ్వర్యంలో శాంతి భద్రతల సేవలు అందించడంతో పాటు వైద్య శిబిరాలు అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. రుద్రంగి మండలం మానాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ,అశ్విని హాస్పిటల్ ,రెనే హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి రుద్రంగి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల నుండి వచ్చిన సుమారు 800 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మారుమూల గ్రామ ప్రజలకు మేము ఉన్నాం అంటూ భరోసా కల్పిస్తూ వారికి సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగాహా అభినందనీయమని కొనియాడారు. గ్రామాలు ఆరోగ్యం ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, మారుముల ప్రాంతం మైన మానాల చుట్టూ ప్రక్కల గ్రామాలకు గతంలో ఏదైనా సమస్య తలెత్తుతే ఒకక్కారు ఇద్దరు తప్ప ఎవరు రని పరిస్థితి నుండి ప్రస్తుతం మేము ఉన్నాం అంటూ మానాల చుట్టుపక్కల గ్రామాలు భరోసా జిల్లా అధికార యంత్రాంగం కల్పించిందని వివరించారు. పోలీస్ శాఖ అనగానే శాంతి భద్రతల పరిరక్షణ ఒక్కటే తప్ప ఇతరత్రా సమస్యలు దూరంగా ఉంటుందని అనే ముద్ర నుండి సామాజిక రుగ్మతలు రూపుమముతూ ఏదైనా సమస్యలు తలెత్తుతే మేము ఉన్నాం అంటూ సామాజిక సేవకులు అందిస్తు జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానాల గ్రామంతో చిన్నప్పటి నుండి మంచి అనుబంధం ఉందని, మానాల చుట్టూ ప్రజల సమస్యలు పరిష్కారంలో భాగంగా ఇక్కడ ఉన్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చక్కటి నిర్ణయమని వివరించారు. త్వరలో రుద్రంగి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ప్రభుత్వ ఉచిత వైద్యం ,విద్య అనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మాట్లాడుతూ... మారుమూల ప్రాంతం అయిన మానాల చుట్టూ ప్రక్కల ప్రజల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్నీ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండటానికి మధ్యపానానికి దూరంగా ఉండాలని, ఈ ప్రాంతంలోని ప్రజలకు రక్తహీనత సమస్యలు ఉన్నాయని వాటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించాలన్నారు.


అవసరమైతే కరీంనగర్, హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో మీ కోసం కార్యక్రమంలో భాగంగా మానాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాల్లో యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లల నడవడిక తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, గంజాయికి అలవాటు పడిన వారిని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ కి పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వసంతరావు, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐలు ఉన్నారు.

### వినాయక మండపం వద్ద
# అన్నదానం

ఖైరతాబాద్, ప్రజానావ: వినాయక చవితిని పురస్కరించుకొని జూబ్లీ హిల్స్ డివిజన్‌లోని పద్మాలయ అంబేద్కర్ నగర్‌లలో ఏర్పాటు చేసిన వినాయక పూజ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# 'నెత్తుటి' చిత్రం

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన తోకల అనిల్ అనే యువకుడు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వీరాభిమాని. ఇప్పటికే ఎన్నోవిధాలా తన అభిమానాన్ని చాటుకున్న అనిల్ ఈసారి తన రక్తంతో తయారు చేయించిన చిత్రపటాన్ని తన చేతులమీదుగా ఆది శ్రీనివాస్‌కు బహూకరించాడు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇది తనకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

- రుద్రంగి, ప్రజానావ

# 16న సిరిసిల్లలో మెడికల్ క్యాంప్

**సిరిసిల్ల, ప్రజానావ:** ఈ నెల 16న హైదరాబాద్‌కు చెందిన ఏంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్ షాదీఖానాలో ఉ.10 గంటలకు క్యాన్సర్ కణాల గుర్తింపు, ఇతర క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

# రాజన్న ఆలయ ఉద్యోగులకు పదోన్నతి

**వేములవాడ, ప్రజానావ:** రాజన్న ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న నరాల రాజు, పోల్సాని రాజు, రాకేశ్, గుడిపల్లి రమణ, మేకల వెంకటేశ్, కనకదుర్గలకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పిస్తూ ఆలయ ఈఓ కే.వినోద్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓలు శ్రవణ్, శ్రీనివాస్‌లతో పాటు పర్యవేక్షకులు పూజిత, కూరగాయల శ్రీనివాస్, పురాణంమహేశ్‌తదితరులున్నారు.



# హత్యాయత్నం

### 18 మందికి జరిమానా

వేములవాడ, ప్రజానావ: చర్చి ఫాదర్‌పై హత్యాయత్నం కేసులో 18 మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానా విధిస్తూ వేములవాడ సబ్ జడ్జి రాధికా జైశ్వాల్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. వేములవాడ పట్టణ పరిధిలోని చర్చ్‌లో ఫాదర్‌గా పనిచేస్తున్న బ్రదర్ సువర్ణ పాల్‌పై అదే చర్చిలో ఫాదర్‌గా పనిచేసి తొలగించబడిన తిమేతి అనే వ్యక్తి తనను తీసివేయడానికి సువర్ణపాల్ కారణమని కక్ష గట్టాడు. అతడిని ఎలాగైనా చర్చి నుంచి ఖాళీ చేయించాలనే ఉద్దేశ్యంతో 2015లో తన 17మంది అనుచరులతో కలిసి అక్రమంగా చర్చిలోకి ప్రవేశించి బ్రదర్ సువర్ణపాల్‌పై హత్య ప్రయత్నం చేశాడు. సువర్ణ పాల్ ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ లక్ష్మయ్య కేసు నమోదు చేయగా, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సీఎంఎస్ ఎస్ఐ రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ , సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున ఆడిషనల్ పీపీ గడ్డం లక్ష్మణ్ వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి రాధికా జైశ్వాల్ నిందుతులకు ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా విధించినట్లు వేములవాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

# ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు

### జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్

**ఖైరతాబాద్, ప్రజానావ:** బాధితులనే నిర్బంధించిన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదని జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఘటనల నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గృహ నిర్బంధంలో ఉన్న కార్పొరేటర్ వెంకటేశ్ మాట్లాడుతూ ఈ గృహ నిర్బంధం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పనులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై దౌర్జన్యంగా దాడులకు పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని పోలీసులను ఆశ్రయిస్తే గంటల తరబడి స్టేషన్ లో కూర్చోబెటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన అందిస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల విషయంలోనే ఈ తరహాగా వ్యవహరిస్తే సాధారణ ప్రజలకు ఏం న్యాయం చేస్తారని నిలదీశారు. పార్టీని వీడేది లేదని చెబుతున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్టేషన్‌లో ఉంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన దానం నాగేందర్, రంజిత్ రెడ్డిలు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. తమను అరెస్ట్ చేసి రెండున్నర గంటల తిప్పి ఉమ్మడి మహబూబ్ నగర్ కల్వకుర్తి ప్రాంతంలో తీసుకెళ్లారని, తెల్లవారుజామున 3 గంటలకు వదిలేశారన్నారు. అక్కడినుంచి ఇంటికి తిరిగిరాగానే ఉదయం 5 గంటలకు ఎస్ఐ వచ్చి గృహ నిర్బంధం చేశారని మండిపడ్డారు. ఖైరతాబాద్ బై ఎలక్షన్ రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా పిరికిపంద చర్యలు మానుకోవాలని హితవు పలికారు.



# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

శనివారం
14 సెప్టెంబర్ 2024






# 25 లక్షల నజరానా

- బుచ్చిబాబు విజేత హైదరాబాద్‌కు భారీ ప్రైజ్‌మనీ
- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ జట్టుకు హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శినపల్లి జగన్‌మోహన్ రావు భారీ నగదు బహుమతి ప్రకటించారు. ఇటీవల తమిళనాడులో జరిగిన ఆల్ ఇండియా బుచ్చిబాబు ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ చాంపియన్‌గా అవతరించింది. గత రంజీ సీజన్‌లో ప్లేట్ డివిజన్‌లో అజేయ విజేతగా నిలిచిన హైదరాబాద్.. బుచ్చిబాబు టోర్నమెంట్‌లోనూ మేటి జట్లను చిత్తు చేసింది. గత సీజన్ నుంచి ఇప్పటివరకు అజేయ రికార్డును కొనసాగించింది. దీంతో సీనియర్ మెన్స్ జట్టుకు రూ. 25 లక్షల నగదు బహుమతి అందజేస్తున్నట్టు జగన్‌మోహన్ రావు ప్రకటించారు. 'సుదీర్ఘ విరామం అనంతరం హైదరాబాద్ జట్టు బుచ్చిబాబు టోర్నమెంట్‌లో విజేతగా నిలువటం సంతోషంగా ఉంది. గత సీజన్‌లో రంజీ ప్లేట్ చాంపియన్‌గా నిలిచాం. ఈ సీజన్లో రంజీ ఎలైట్ చాంపియన్‌గా నిలువాలనేది నా లక్ష్యం. క్రికెటర్లకు, సహాయక సిబ్బందికి అవసరైన సహాయ సహకారాలు హెచ్‌సీఏ అందించేందుకు సిద్దంగా ఉంది' అని జగన్ అన్నారు. 'హైదరాబాద్ ఈ సీజన్లో గెలవటం అలవాటుగా మార్చుకున్నది. సొంతగడ్డకు ఆవల సాధించిన విజయం ఎప్పుడూ ప్రత్యేకమే. బుచ్చిబాబు ట్రోఫీ సైతం ఈ కోవలోకే వస్తుంది. రానున్న రంజీ సీజన్ కోసం హైదరాబాద్ క్రికెటర్లు సిద్ధం కావాలి. ప్రధానంగా బౌలర్లు ప్రతికూల పరిస్థితుల్లోనూ పట్టువదలని ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది. పిచ్ నుంచి సహకారం దక్కకపోయినా రెండు ఎండ్‌ల నుంచి బ్యాటర్లపై ఒత్తిడి పెంచటం ముఖ్యం. ఇది హైదరాబాద్ బౌలర్లు సాధన చేయాలి' అని భారత మాజీ క్రికెటర్, పేస్ దిగ్గజం వెంకటేశ్ ప్రసాద్ అన్నారు. బుచ్చిబాబు ట్రోఫీతో హైదరాబాద్‌కు చేరుకున్నకెప్టెన్ రాహుల్ సింగ్, కోచ్ చటర్జీ, జట్టును శుక్రవారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన ఓ కార్యక్రమంలో హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఘనంగా సత్కరించారు. క్రికెటర్లు, సహాయక సిబ్బందితో అధ్యక్షుడు జగన్, కార్యదర్శి దేవరాజ్ ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి ఏ ఉపాధ్యక్షులు దల్జీత్ సింగ్, జాయింట్ సెక్రెటరీ బసవరాజు, ట్రెజరర్ సీజే శ్రీనివాస్ రావు, హెచ్‌సీఏ సీనియర్ సభ్యుడు ఆగమ్ రావు, సీఈవో సునీల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# డబ్ల్యూటీసీ ఫైనల్ నుంచి ఆస్ట్రేలియా ఔట్!

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ కోసం కసరత్తులు ఇప్పటికే మొదలయ్యాయి. పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని పటిష్టం చేసుకునే పనిలో అన్ని జట్లూ బిజీగా ఉన్నాయి.ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియాలు పాయింట్ల పట్టికలో టాప్-2 స్థానాలను ఆక్రమించాయి. డబ్ల్యూటీసీ ఫైనల్ ఈరెండు జట్ల మధ్య మరోసారి టైటిల్ పోరు కనిపించవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, పాయింట్ల పట్టికలో వేరే నంబర్ల గేమ్ జరుగుతోంది. ఆస్ట్రేలియా ముందు ఓ జట్టు అడ్డుగా నిలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ కూడా డబ్ల్యూటీసీ ఫైనల్ సమీకరణాన్ని పంచుకుంది. పాయింట్ల పట్టికలో టీమ్ ఇండియా అగ్రస్థానంలో ఉంది. సెప్టెంబరు 19 నుంచి బంగ్లాదేశ్‌తో భారత జట్టు స్వదేశంలో 2 టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. దీంతో పాయింట్ల పట్టికలో స్థానం మరింత పటిష్టం చేసుకోవచ్చు. ఫైనల్ చేరే రేసులో భారత్‌కే అత్యధిక అవకాశాలు ఉన్నాయి. బంగ్లాదేశ్ తర్వాత భారత్ కూడా న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టుల్లో కనీసం 3 టెస్టుల్లో భారత్ గెలిస్తే ఫైనల్స్‌లో చోటు ఖాయం చేసుకోవచ్చు. టీమ్ ఇండియా మొత్తం 10 టెస్టుల్లో గెలిస్తే ఆ జట్టు పాయింట్ల శాతం 85.09 అవుతుంది. ఆస్ట్రేలియా టూర్‌తో పాటు సొంతగడ్డపై జరిగే 5 టెస్టుల్లోనూ భారత్ గెలిస్తే పాయింట్ల శాతం 79.76కి చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం టీమ్ ఇండియాకు ఫైనల్ చేరే మార్గం సులభమైంది. గత 10 ఏళ్లుగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా చేజిక్కించుకోలేకపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి కూడా ఈ జట్టుకు పెద్ద సవాల్‌గా మారనుంది. ఆస్ట్రేలియా జట్టు భారత్‌పై 5 టెస్టులు, శ్రీలంకతో స్వదేశంలో 2 టెస్టులు గెలిస్తే, అది గరిష్టంగా 76.32 శాతం పాయింట్లను స్కోర్ చేస్తుంది. ఇది ఫైనల్‌కు మంచిది. అయితే, ఆస్ట్రేలియా ముందు న్యూజిలాండ్ జట్టు అడ్డంకిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని భారత్ నుంచి న్యూజిలాండ్ జట్టు కైవసం చేసుకుంది. ఈసారి కూడా ఆస్ట్రేలియా కంటే ఈ జట్టుకే ఫైనల్స్‌కు చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కివీస్ జట్టు భారత్‌తో 3, శ్రీలంకతో 2 టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత స్వదేశంలో ఇంగ్లండ్‌తో 3 టెస్టుల సిరీస్ కూడా జరగనుంది. ఈ జట్టుకు ఇంకా 8 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం న్యూజిలాండ్ 50 శాతం పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. అయితే, అన్ని మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే ఈ జట్టు 78.57 పాయింట్లు పొందే అవకాశం ఉంది.



# బంతి పడకుండానే..

## ఆఫ్ఘనిస్తాన్-న్యూజిలాండ్ టెస్టు మ్యాచ్ రద్దు

**నోయిడా:** గ్రేటర్ నోయిడా వేదికగా ఆఫ్ఘనిస్తాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు వర్షం కారణంగా రద్దయ్యింది. పిచ్ చిత్తడిగా ఉండటంతో ఆట సాధ్యపడకపోగా.. చివరి మూడు రోజులు వర్షం వల్ల మ్యాచ్ జరగలేదు. దాంతో, ఇరు జట్ల కెప్టెన్లు ఫోటో షూట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. శుక్రవారం(సెప్టెంబర్ 13) ఉదయం నోయిడాలో భారీ వర్షం కురవడంతో ఐదో రోజు ఆట సాధ్యపడలేదు. దాంతో, అంపైర్లు మ్యాచ్ రద్దు అయినట్లు ప్రకటించారు. కనీసం ఈ మ్యాచ్ టాస్ కూడా వేయకపోవడం గమనార్హం. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఒక్క బంతి పడకుండా మ్యాచ్ రద్దు చేయడం ఇది ఎనిమిదోసారి కాగా.. భారత గడ్డపై తొలిసారి. 1933 నుంచి భారత్ టెస్టులకు ఆతిథ్యం ఇస్తోంది. రద్దయిన ఆఫ్ఘనిస్తాన్- న్యూజిలాండ్ రికార్డుల్లోకెక్కింది. భారత గడ్డపై ఒక టెస్టు మ్యాచ్ బంతి కూడా వేయకుండా రద్దు చేయడం 91 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి. ఆసియాలో ఇంతకు ముందు 1998లో ఫైసలాబాద్ వేదికగా పాకిస్థాన్- జింబాబ్వే మధ్య జరిగిన టెస్ట్ ఒక్క బంతి వేయకుండానే రద్దయ్యింది.

బంతి వేయకుండానే రద్దయిన టెస్ట్ మ్యాచ్‌లు

- **1890:** ఇంగ్లాండ్ - ఆస్ట్రేలియా (మాంచెస్టర్)
- **1938:** ఇంగ్లాండ్ - ఆస్ట్రేలియా (మాంచెస్టర్)
- **1970:** ఆస్ట్రేలియా - ఇంగ్లాండ్ (మెల్‌బోర్న్)
- **1989:** న్యూజిలాండ్ - పాకిస్థాన్ (డునెడిన్)
- **1990:** వెస్టిండీస్ - ఇంగ్లాండ్, (జార్జిటౌన్)
- **1998:** పాకిస్తాన్ - జింబాబ్వే (ఫైసలాబాద్)
- **1998:** న్యూజిలాండ్ - ఇండియా (డునెడిన్)
- **2024:** ఆఫ్ఘనిస్తాన్ - న్యూజిలాండ్, గ్రేటర్ నోయిడా(ఇండియా)

# చెన్నైలో ప్రాక్టీస్ ప్రారంభించిన టీమిండియా




**చెన్నై:** సెప్టెంబర్ 19 నుంచి బంగ్లాదేశ్‌తో టీమిండియా రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. అందుకోసం టీమిండియా శుక్రవారం చెన్నై చేరుకుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్‌లకు ఇది మొదటి టెస్ట్ సిరీస్. కావున.. టీమిండియాను గెలిపించ డమే వారి లక్ష్యం. అయితే.. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు భారత ఆటగాళ్లకు సంబంధించిన కొన్ని ఫోటోలను షేర్ చేసింది. అందులో గంభీర్, రోహిత్ ఆటగాళ్లకు సందేశాలు ఇవ్వడం కనిపించింది. భారత్-బంగ్లాదేశ్ మధ్య తొలి మ్యాచ్ ఎం. చిదంబరం స్టేడియంలో జరగనుంది. రెండో మ్యాచ్ సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్‌లో ప్రారంభం కానుంది. ఈ క్రమంలో.. శుక్రవారం ప్రాక్టీస్ సెషన్‌కు సంబంధించిన ఫోటోలను బీసీసీఐ షేర్ చేసింది. అంతేకా కుండా.. క్యాప్షన్ కూడా ఇచ్చింది. కౌంట్ డౌన్ ప్రారం భమైంది. ఉత్కంఠభరితమైన దేశవాళీ సీజన్ కోసం టీమ్ ఇండియా సన్నాహాలు ప్రారంభించిందని పేర్కొంది. మరోవైపు.. స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా జట్టులో చేరాడు. లండన్ నుంచి నేరుగా చెన్నై చేరుకున్నారు. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ గురువారం చెన్నైకి చేరుకు న్నారు. నెల రోజులకు పైగా రెస్ట్ తీసుకున్న ఆటగాళ్లు తిరిగి మైదానంలోకి వస్తున్నారు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో భాగంగా భారత్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ జరగనుంది. ఆ తర్వాత.. టీమిండియా న్యూజిలాండ్ లో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్, ఆస్ట్రేలియాలో ఐదు మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ సిరీస్ ఆడాల్సి ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో భారత్ 68.52 శాతంతో అగ్రస్థానంలో ఉండగా.. ఆస్ట్రేలియా 62.52 శాతం పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ 45.83 శాతం పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్ ఇటీవలే పాకిస్థాన్‌ను ఓడించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో నజ్ముల్ హుస్సేన్ శాంటో కెప్టెన్సీలో ఆతిథ్య జట్టును వైట్‌వాష్ చేశాడు. రావల్పిండి వేదికగా జరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ 0-2 తేడాతో పాకిస్థాన్‌పై విజయం సాధించింది. తొలి టెస్టులో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించగా.. రెండో మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు భారత్‌పై కూడా అలాంటి ప్రదర్శన కనబర్చాలని బంగ్లాదేశ్ చూస్తోంది.

# విధ్వంసం సృష్టించిన యుజ్వేంద్ర చాహల్

**లండన్:** టీమ్ ఇండియా అనుభవజ్ఞుడైన లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ప్రస్తుతం ఇంగ్లీష్ గడ్డపై కౌంటీ క్రికెట్‌లో రికార్డులు సృష్టిస్తున్నాడు. అక్కడ నార్తాంప్టన్ షైర్ జట్టులో భాగంగా యుజ్వేంద్ర చాహల్ ఉన్న సంగతి తెలిసిందే. డెర్బీషైర్ తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన ప్రద్రర్శన చేసాడు. జట్టు కోసం, అతను మొదటి ఇన్నింగ్స్‌లో 16.3 ఓవర్లు బౌలింగ్ చేసి 45 పరుగులు ఇచ్చి 5 వికెట్లు సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ అతని మ్యాజిక్ కనిపించింది. అతను జట్టు కోసం మొత్తం 18 ఓవర్లు బౌలింగ్ చేశాడు. అందులో, 54 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. చాహల్ అద్భుత ప్రదర్శన కారణంగా నార్తాంప్టన్‌షైర్ జట్టు డెర్బీషైర్‌పై 133 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.డెర్బీషైర్‌పై యుజ్వేంద్ర చాహల్ 9 వికెట్లు తీసి ప్రత్యేక ఘనత సాధించాడు. ఫస్ట్ క్లాస్‌లో 100 వికెట్లు తీసిన ప్రత్యేక బౌలర్ల జాబితాలో చేరిపోయాడు. 34 ఏళ్ల చాహల్ ఇప్పటివరకు మెంత్తం 38 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 60 ఇన్నింగ్స్‌లలో 33 సగటుతో 106 వికెట్లు సాధించాడు. ఇందులో 4 సార్లు 4 వికెట్లు, 3 సార్లు 5 వికెట్లు తీసిన ఘనత కూడా సాధించాడు. ఇక యుజ్వేంద్ర చాహల్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ గురించి చూస్తే., అతను ఇప్పటివరకు భారతదేశం కోసం మొత్తం 72 మ్యాచ్‌లు, 80 మ్యాచ్‌లు ఆడాడు. 69 ఇన్నింగ్స్‌లలో 27.13 సగటుతో 121 వికెట్లు, 79 ఇన్నింగ్స్‌లలో 25.09 సగటుతో 96 వికెట్లు సాధించాడు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..




# హాలీవుడ్ ఈవెంట్‌లో దేవర ప్రదర్శన

## అభిమానుల్లో జోష్ పెంచిన వార్త



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'దేవర'భారీ అంచనాల మధ్య 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త అభిమానుల్లో జోష్ నింపుతోంది. హాలీవుడ్‌లో జరగనున్న ఓ ఈవెంట్లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెలిస్‌లో జరగనున్న అతిపెద్ద జానర్ ఫిల్మ్ ఫెస్టివల్ 'బియాండ్ ఫెస్ట్'లో 'దేవర'ను ప్రదర్శించనున్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు ఈ ఈవెంట్ జరగనుంది. సెప్టెంబర్ 26 సాయంత్రం ఈజిప్టియన్ థియేటర్‌లో ఈ సినిమాను హాలీవుడ్ ప్రేక్షకులు, ప్రముఖులు దీన్ని వీక్షించనున్నారు. దీనికోసం ఎన్టీఆర్ సెప్టెంబర్ 25న అమెరికా వెళ్లనున్నారని సినీవర్గాలు తెలిపాయి. ఈ విషయం తెలిసిన అభిమానులు తెగ సంబరపడుతున్నారు. తాజాగా దీని ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఎన్టీఆర్ సినిమాపై అంచనాలు పెంచేశారు. 'దేవర' విజువల్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. చివరి 40 నిమిషాల సినిమా విశేషంగా ఆకట్టుకుంటుందని తెలిపారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్రలో కనిపించనున్నారు. యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోన్న ఈ సినిమా ప్రీసేల్ బుకింగ్స్‌లోనే పలు రికార్డులు సొంతం చేసుకుంది. నార్త్ అమెరికన్ బాక్సాఫీస్‌లో అత్యంత వేగంగా టికెట్ల ప్రీసేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచింది. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది. తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ కూడా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది.



# కరణ్ సలహాతో.. తెలుగులోకి జాన్వీ ఎంట్రీ

శ్రీదేవి కుమార్తెగా ఇండస్ట్రీకి వచ్చిన జాన్వీకపూర్ వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూనే టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకున్నారు. అయితే ఈ అమ్మడు టాలీవుడ్‌కు ఎంట్రీ ఇవ్వడం వెనక ఓ స్టార్ దర్శకనిర్మాత ఉన్నట్లు తెలుస్తోంది. బాలీవుడ్‌లో ఎంతో మంది నటీనటులు వారి కెరీర్ గురించి కరణ్ జోహార్ సలహాలు తీసుకుంటూ ఉంటారని టాక్. అలానే జాన్వీకి కూడా కరణ్ ఓ సూచన చేశారట. బీటౌన్‌లో తొలి అవకాశం అందుకున్న తర్వాత జాన్వీ తమిళ, తెలుగులో ఛాన్స్‌లు వచ్చాయని దీంతో ఆమె కోలీవుడ్.. టాలీవుడ్‌లలో దేన్ని ఎంచుకోవాలో కరణ్‌ను సలహా కోరినట్లు సమాచారం. ఎన్టీఆర్ సినిమాతో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తే తెలుగులో మంచి ఛాన్స్‌లు వస్తాయని కరణ్ ఆమెతో చెప్పారట. దీంతో జాన్వీ వెంటనే 'దేవర'ను ఓకే చేసేశారు. కరణ్ సలహా ఈ భామకు కలిసొచ్చినట్లే ఇక్కడ స్టార్ హీరో సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు. ఎన్టీఆర్‌తో సినిమా చేస్తుండగానే మెగా హీరో రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేశారు. నానితో కూడా ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తల వస్తున్నాయి. బీటౌన్‌లో జాన్వీ ఇప్పటి వరకు చిన్న హీరోల సినిమాల్లోనే నటించారు. కానీ, తెలుగులో మాత్రం తొలి సినిమానే ఎన్టీఆర్‌తో ఆడిపాడ నున్నారు. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్‌కు పోటీ ఇవ్వలేని జాన్వీ.. ఇక్కడ మాత్రం టాప్ లిస్ట్ హీరోయిన్స్‌కు గట్టిపోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 'దేవర'లో ఇప్పటి వరకు రిలీజైన పాటల్లో జాన్వీ అందానికి, డ్యాన్స్‌కు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. తాజాగా రిలీజైన 'దావుదీ..' సాంగ్‌లో ఎన్టీఆర్‌తో సమానంగా డ్యాన్స్ వేసిందని ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. దీంతో ఈ సినిమా విడుదలయ్యాక జాన్వీ మరిన్ని అవకాశాలు అందుకోవడం ఖాయమని వారు భావిస్తున్నారు.

# మర్డర్ కేసు ఛేదన.. మత్తువదలరా-2

కొనసాగింపు సినిమాలకు, ఫ్రాంఛైజీలకు తెలుగు చిత్రసీమ బాగా అలవాటుపడిపోయింది. ఆ కోవలో రూపొందిన చిత్రమే మత్తు వదలరా2. ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు శ్రీ సింహా కథానాయకుడిగా మత్తు వదలరాతో పరిచయమై మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆ చిత్రానికి కొనసాగింపుగా అదే బృందం చేసిన ప్రయత్నమే మత్తువదలరా2. డెలివరీ ఏజెంట్స్ ఉద్యోగాలు ఊడటంతో బాబూ మోహన్ (శ్రీసింహా), యేసు (సత్య) ఎన్నో పాట్లు పడి హై ఎమర్జెన్సీ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్స్‌గా చేరతారు. కిడ్నాప్ కేసుల్ని ఛేదించి, నిందితుల్ని పట్టుకోవడంలో ఆరితేరిపోతారు. ఆ క్రమంలోనే చేతివాటం ప్రదర్శిస్తూ కొద్ది మొత్తంలో డబ్బు తస్కరిస్తూ ఎవ్వరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడుతుంటారు. ఇలా కొంచెం కొంచెం సంపాదన ఎంత కాలమని, కొడితే కుంభ స్థలాన్ని కొట్టాలని ఓ నిర్ణయానికొస్తారు. ఆ సందర్భంలోనే ఓ కిడ్నాప్ కేసు వస్తుంది. రూ.2 కోట్లు లావాదేవీలతో ముడిపడిన కేస్ అది. ఆ కేసును ఛేదించి, దాంతో సంబంధం ఉన్న రూ.2 కోట్లు సొంతం చేసుకుకోవాలనే వ్యూహంతో రంగంలోకి దిగుతారు. కానీ, అనూహ్యంగా కిడ్నాప్‌నకు గురైన యువతి వీళ్ల కారులోనే శవమై తేలుతుంది. వీళ్లే కిడ్నాప్ చేశారనే రుజువుతో కూడిన ఓ వీడియో కూడా బయటికొస్తుంది. మరింతకీ ఆ హత్య చేసిందెవరు? ఈ కేస్ నుంచి బాబు మోహన్, యేసు బయట పడ్డారా? లేదా? డబ్బు సంపాదించాలనే వీళ్ల కోరిక నెరవేరిందా అన్నదే చిత్ర కథ. కొనసాగింపు చిత్రం అనగానే అంతకుముందు వచ్చిన సినిమాతో పోల్చి చూడటం మొదలవుతుంది. అయితే కథ, కథనాల పరంగా మెరుపులు లేకపోవడం ఈ సినిమాకి ప్రధాన లోపం. తొలి సినిమా తరహాలోనే బాబూ మోహన్, యేసుదాసుకి డబ్బుపై ఆశ పుట్టడం, తస్కరణ కోసం ప్లాన్ చేయడం, తీరా కథ అడ్డం తిరిగి సమస్యల్లో చిక్కుకోవడం, వాటినుంచి బయట పడేందుకు పడే పాట్లు, ఆ పాట్లు పుట్టించే హాస్యం. ఇదే మత్తువదలరా2 కూడా. తొలి సినిమాలోని 'ఓరి నా...' సీరియల్ ఇందులోనూ కొనసాగుతుంది. కాకపోతే, ఈసారి రచనలో బలం లేకపోవడంతో తొలి సినిమా స్థాయిలో సహజంగా, ఆ మోతాదులో హాస్యం పండదు. డెలివరీ ఏజెంట్స్ కాస్త స్పెషల్ ఏజెంట్స్ ఎలా అయ్యారో, వాళ్ల తస్కరణ ఈసారి ఎలా సాగుతుందో చూపిస్తూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఆ సన్నివేశాలన్నీ నవ్వుల్ని పంచుతాయి. రూ.2 కోట్లతో ముడిపడిన కిడ్నాప్ వ్యవహారం నుంచే కథలో డ్రామా మొదలవుతుంది. ఊహించని విధంగా ఆ కిడ్నాప్ కేసు ప్రధాన పాత్రధారుల మెడకు చుట్టుకోవడం, దాన్నుంచి వాళ్లు బయట పడేందుకు చేసే ప్రయత్నాలు ఆకట్టుకుంటాయి.



విరామ సన్నివేశాలు కథకి మంచి మలుపునిస్తూ ద్వితీయార్ధంపై ఆసక్తిని పెంచుతాయి. హత్య కేసు నుంచి ఆ ఇద్దరూ ఎలా బయట పడతారన్నది ద్వితీయార్ధంలో కీలకంగా మారుతుంది. తాము ఆ కేసులో ఎలా ఫ్రేమ్ అయ్యామో ప్రధాన పాత్రధారులు కనుక్కుంటూ, అసలు సూత్రధారులెవ్వరో కనిపెట్టే క్రమం సినిమాని ఓ ఇన్వెస్టిగేషన్ డ్రామాగా మార్చేసింది. ఆ క్రమంలో కామెడీ మోతాదు తగ్గిపోయినట్టు అనిపిస్తుంది. మొత్తంగా వన్ లైనర్స్‌తో కూడిన పంచ్‌లు, సత్య చేసే అల్లరి, ట్రెండీ డైలాగ్స్, అగ్ర తారల సినిమాలకి సంబంధించిన రెఫరెన్సులు సినిమాని సందడిగా మార్చేశాయి. ఈ తరహా చిత్రాల్లో చమత్కారాన్ని ఆస్వాదించాలి కానీ, తర్కం గురించి ఆలోచించ కూడదు.కాల భైరవ సంగీతం చిత్రానికి ప్రధాన బలం.




# రాధాకృష్ణల లవ్ స్టోరీ.. భలే ఉన్నాడే

కథానాయకుడు రాజ్‌తరుణ్ వరుస సినిమాలతో బాక్సాఫీస్ ముందు సందడి చేస్తున్నా.. ఏ ఒక్కటీ ప్రేక్షకుల మెప్పు పొందలేకపోతుంది. ఈ క్రమంలోనే 'భలే ఉన్నాడే'తో మరోసారి తెరపైకి వచ్చాడు. ప్రచార చిత్రాలు, పాటలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల్లో దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. వైజాగ్‌లోని ఓ మధ్యతరగతి కుటుంబానికి చెందిన కుర్రాడు రాధ (రాజ్‌తరుణ్). శారీ డ్రేపర్ (అమ్మాయిలకు చీర కట్టే వృత్తి)గా పని చేస్తుంటాడు. గుణంలో రాముడు. తల్లి గౌరి (అభిరామి)కి అన్ని పనుల్లోనూ సాయం చేస్తుంటాడు. గౌరి పని చేసే బ్యాంకులోనే కొత్తగా ఉద్యోగంలో చేరుతుంది కృష్ణ (మనీషా). ఆమె కాస్త మోడ్రన్ అమ్మాయి. ప్రేమ, పెళ్లి విషయాల్లో తనకంటూ కొన్ని ఆలోచనలుంటాయి. తను గౌరీ తీసుకొచ్చే లంచ్ బాక్స్ తిని రాధ వంటలకు ఫిదా అయిపోతుంది. రాధ మొహం కూడా చూడకుండానే అతనిపై మనసు పారేసుకుంటుంది. రాధ కూడా కృష్ణను చూడకుండానే లంచ్ బాక్స్ ద్వారా ఆమె పంపే లేఖలు చదువుతూ తనతో ప్రేమలో పడిపోతాడు. అయితే ఇద్దరూ ఒకరికొకరు పరిచయమయ్యాక కూడా కృష్ణ అవకాశమిచ్చినా రాధ తన హద్దుల్లోనే ఉంటాడు. వీళ్లిద్దరూ పెద్దల అంగీకారంతో పెళ్లికి సిద్ధమవ్వగా.. నిశ్చితార్థం సమయంలో కృష్ణ స్నేహితురాలు ఆమెకు ఓ విషయం చెబుతుంది. దీంతో కృష్ణకు రాధ వ్యక్తిత్వంపై అనుమానం ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే అతను అసలు పెళ్లికి పనికొస్తాడా?లేదా? తెలుసుకునేందుకు ఓ పరీక్షకు సిద్ధమవుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది?రాధ అమ్మాయిలకు దూరంగా ఉండటానికి కారణమేంటి? వీరి పెళ్లికథ సుఖాంతమైందా అన్నదే కథ. రాముడిలా ఉండాలనుకునే కుర్రాడిని అమ్మాయిలు.. చుట్టూ ఉన్న సమాజం ఈ రోజుల్లో ఎలా చూస్తుంది? శారీరక సుఖాన్ని అందించడమే నిజమైన మగతనమా.. మనసిచ్చిన అమ్మాయిని ఏ కష్టం రాకుండా కాపాడుకోవడం మగతనమా? అసలు నిజమైన ప్రేమ ఎలా ఉంటుంది? అనే ప్రశ్నలకు ఈ చిత్రంతో తనదైన శైలిలో స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేశారు దర్శకుడు. ఈతరం యువతకు బాగా కనెక్ట్ అయ్యే కథే. నిజానికి దీంట్లో ఓ బోల్డ్ పాయింట్ ఉన్నా.. దర్శకుడు తను చెప్పాలనుకున్న విషయాన్ని వినోదం, భావోద్వేగాలు మేళవించి వీలైనంత వరకు క్లీన్‌గానే చెప్పే ప్రయత్నమే చేశాడు. ప్రథమార్ధం ఓవైపు నాయకానాయికల లవ్‌ట్రాక్‌తో మరోవైపు తల్లీకొడుకుల అనుబంధాలతో సరదా సరదాగా సాగిపోతుంది. రాధ – కృష్ణల ప్రేమ ముదిరి పాకాన పడుతుందో అక్కడి నుంచే కథ మలుపు తిరుగుతుంది. మరి రాధ.. అమ్మాయిలకు దూరంగా ఉండటానికి వెనకున్న కారణమేంటనే నేపథ్యంగా ద్వితీయార్ధం సాగుతుంది. ప్రథమార్ధంతో పోల్చితే ద్వితీయార్ధం చాలా చప్పగా సాగిన అనుభూతి కలుగుతుంది.


Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657